# ప్రకృతి వైద్యం

అప్పుడే ఆఫీసులో కి అడుగుపెట్టిన సుబ్బారావు జేబులోంచి తాళాలగుత్తి తీసి ఓ టేబుల్ సొరుగుతో 'కు[illegible]' పట్టసాగాడు. ఇంతలో పురుషోత్తం అనబడే భారీ శాల్తీ సుబ్బారావు వీపుమీద ఓ దెబ్బ వేసి ''ఏంటీ సుబ్బారావూ! నా డ్రాయర్‌తో పాట్లు పడుతున్నావ్! ఇది... నీ సీట్ కాదు! నా సీటిది! నా దగ్గరున్న తాళం చెవితో 'ఓపెన్' అవుతుంది!'' ఆటపట్టిస్తున్నట్లుగా అన్నాడు.

దాంతో- ''ఓహో.. ఇది మీ సీటా? మర్చిపోయాను! సారీ!'' నొచ్చుకుంటూ తన సీట్ దగ్గరికి వెళ్లిపోయాడు సుబ్బారావు. సీట్లో కూర్చున్న అతనికి, పురుషోత్తంతో పక్క సీట్లో కూర్చున్న మరో వ్యక్తి తన మతిమరుపు గురించి ఎగతాళిగా చెప్పుకోవడం వినబడుతూనే ఉంది. తనకదేం కొత్తకాదు. మిగతా ఉద్యోగస్తుల వెక్కిరింపులు, ఎత్తిపొడుపులు, తన చెవుల్లో సూదుల్లా గుచ్చుతున్నా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితి! ఏం చేస్తాడు. రోజు రోజుకి తన మతిమరుపు ముదిరిపోతోంది.

ఇంతలో ప్యూన్ రంగయ్య, సుబ్బారావు దగ్గరికి వచ్చి-

''అయ్యా! మేనేజర్ సార్ ఈ ఫైల్ మీకిచ్చి రమ్మన్నారు. తొందరగా ఈ ఫైలు మీద 'నోట్' రాసివ్వాలిట. మీకు చెప్పమన్నారు!'' అంటూ అతి వినయంగా చెప్పాడు. అయితే రంగయ్య చూపిస్తోన్న వినయంలో కాస్త 'అతి' కనబడడంతో అతను కూడా తననీ, తన మతిమరుపునీ గేలి చేస్తున్నట్లే సుబ్బారావుకి అనిపించింది!


'ఛీ! అందరికీ చులకనైపోతున్నానీ మధ్య! ఈ మతిమరుపు నా పరువు ప్రతిష్ఠలని నాశనం చేస్తోంది. సాధ్యమైనంత తొందర్లో ఈ జబ్బుని తగ్గించుకోవాలి. లేదు...పోగొట్టుకోవాలి. ఇవాళే మంచి డాక్టర్ని కలిసి మందులు తీసుకోవాలి' అని మనసులో అనుకున్నాడు సుబ్బారావు.

వెంటనే తనకొచ్చిన ఆలోచన ఎక్కడ మళ్లీ మర్చిపోతానేమోనని కాగితం మీద రాసుకున్నాడు.

తర్వాత హాయిగా నిట్టూర్చి ఫైల్స్ చూసుకోవడం మొదలుపెట్టాడు. ఇంతలో మళ్లీ రంగయ్య వచ్చి అర్జంటు ఫైల్ సంగతి గుర్తుచేస్తే ఆ ఫైల్ని తీసుకుని గబగబా చదివి, రాయవలసిన నోట్ రాసేశాడు. మళ్లీ రంగయ్య మేనేజర్ రమ్మంటున్నారని 'గుర్తుచేస్తే' మేనేజర్ గదిలోకి వెళ్లి, అతనికి ఫైల్ ఇచ్చేసాడు. తిరిగి వచ్చి సీట్లో (తన సీట్లోనే) కూర్చున్నాడు.

మరికొంత సేపటికి రంగయ్య పరిగెత్తుకొచ్చి సుబ్బారావుతో ''అయ్యా! తమర్ని తొందరగా మేనేజర్ సార్ రమ్మంటున్నారండయ్యా!'' చెప్పాడు. 'మళ్లీ ఏం మూడిందో' అనుకుంటూ మేనేజర్ ఛాంబర్‌లోకి నెమ్మదిగా ప్రవేశించాడు సుబ్బారావు.

'రమ్ముతాగిన గుర్రం'లాగా కదం తొక్కుతున్నాడు మేనేజర్. లోపలికి సుబ్బారావు వచ్చీరావడంతోనే, సరిహద్దుల్లోకి ప్రవేశించిన చొరబాటుదార్ని చూసిన మేజర్‌లా రంకెలేస్తూ ''ఏంటయ్యా! ఈ రాతలు? ఎవరికి మతిమరుపు? ఎవరయ్యా డాక్టర్ దగ్గరకి వెళ్లాలి? నేనా?! 'నోట్' రాసి సంతకం పెట్టా





## సక్సెస్‌కోసం...

**కాజోల్‌కి ఈమధ్య కాలంలో ఒక్క హిట్టూ లేదు. షారుఖ్ ఖాన్‌తో ఆమె నటించిన 'దిల్‌వాలే దుల్హనియా.., కుచ్ కుచ్ హోతా' లాంటి చిత్రాలు సూపర్ హిట్టయ్యాయి కదా! అందుకనే ఏమో ఇన్నాళ్ళకి మళ్ళీ షారుఖ్‌తో కలిసి నటించడానికి ఒప్పుకుందిట. అది కూడా ఆదిత్య చోప్రానే తీస్తున్నాడని వినికిడి. ఈ పాత హిట్ పెయిర్‌కి కొత్త సక్సెస్ ఎంతవరకూ లభిస్తుందో!**

వంటే ...కెంత ...? ... ...గం అంటే ఆషామాషీ అనుకుంటున్నావా?'' అంటూ ... అనిల్‌కుంబ్లేలా ఫైల్‌ని సుబ్బారావు మీదికి మేనేజర్ ... బౌల్ చేసాడు. అంత హఠాత్తుగా ... ... ...గా ఫైల్‌ని క్యాచ్ చేసిన సుబ్బారావు ఫైల్ తెరిచి ... ...రాడు. 'ఇందాక సీట్లో ... ... ...బలు 'నోట్'లో రాసాన ... ... ... ...కుంటూ ''సారీ సార్! ... సార్ డాక్టర్ ...కి వెళ్లా... నాకే మతిమరుపు! ఈ ... ...కి ...చెయ్యం... సార్! ప్లీజ్ సార్!'' అంటూ ... ...లో కాళ్ల ...బ్లాపడ్డాడు.

... ...మెప్పుడూ ఇ... ఫైల్లో ఏ(బ్రాసి రాతలు ... ...! వెంటనే డాక్ట... దగ్గరికి వెళ్లి తగలడు. ... ... ...పిచ్చి రా... ...రాస్తే హాజరు పట్టీ ... ... ... రిజిస్టర్ అ... ...తుంది జాగ్రత్త!'' ... ...పాడు మేనేజర్.

★ ★ ★

కంటికొచ్చిన సుబ్బారావుని చూసి హాయిగా ...ంది అతని భార్య సుందరి. అతను దారి ...కుండా ఇంటికి రావ...ని రోజూ వేయి దేవు... ...కుంటుందామె. ఎందుకంటే, గతంలో ... ...లింట్లో పెళ్లికి ...ను 'ఒక్కడుచాల'ని ...'గా వెళ్లాడు స...బ్బారావు. అయితే ...వాళ్లు మర్చిపోయాడ... ఎదురుగా ఓ ...మండపం కనిపిస్తే అం...లోకి ప్రవేశం ... అలాగే భోజనానికి ...ర్చున్నాడు. ... తింటున్నవాడు ...ర్మానుకుని ...! మాట్లాడకుండా) ...నొచ్చు కదా! ...వాళ్ల కూరలో కారం ...య్యడం మర్చిపో... ..., పప్పుచారులో ఉ... ...కలపడం మర్చిపో... ... అరవసాగాడు. భ...జనాల తర్వాత ఆడపెళ్లి ... ఆకు-వక్క ఇవ్వడం మరిచారనీ, మర్యాదలు ...పోతే ఎలా అని పెళ్లి...ంట్లో తగాదా పెట్టుకు...న్నాడు. దాంతో వాళ్ళకి తిక్క ...రేగి 'అసలు నువ్వెవరు' అంటూ ఎదురుదాడికి ది... సుబ్బారావుకి దేహశుద్ధి ...య్యడానికి అంతా సిద్ధమ...య్యారు. ఇంతలో ఎవరో ...త్ముడు వాళ్లందరికీ సుబ్బారావు మతిమరపు '...' గురించి చెప్పి, ఆ...గే సుబ్బారావుకి ఇంకా ...గానే ఉన్న అసలు పె... వారిల్లు చూపించాడు. ...సారి-

ఎగ్జిబిషన్‌కి కుటుంబస...తంగా వెళ్లాడు సుబ్బారావు. దుకాణాలన్నీ కలి...జూస్తున్న సుబ్బారావు ...ండ్ కంపెనీ 'చేతుల లింక్' తెగిపోయింది. అంతలో ఎర్రచీర కట్టుకున్న ఓ ఆడ... నిషిని చూసాడు.

వెంటనే ఆమె దగ్గరికి వె... ..''ఇదిగో! హఠా...త్తుగా నా చేతులు వదిలే... మళ్ళీ నాకే మతిమరు...పంటే..నాక్కోపం వస్తుంది' ఇంకా సుబ్బారావు మాట పూర్తి కాలేదు అ...న్ను బరువుతో, వంద కి.మీ.వేగంతో ఆ స్త్రీ ...యి అతని చెంపపై పడింది. అదే సమయానికి సుందరి 'సిరికించెప్పుడు' లెవల్లో రావడం, ఆ ఎర్రచీర మనిషిని బతి...మలాడుతూ ఏదో చెప్పడం.. ఆ ఎర్రచీర చిరాగ్గా తన ...ంక చూసుకుంటూ వెళ్లిపోవడం.. అంతా 3-డి సిని...మాని కళ్లద్దాలు తీసేసి చూస్తే ఎలా కనబడుతుందో, ...లా కనిపించింది పాపం సుబ్బారావుకి.

★ ★ ★

ఆఫీసునుంచి తిరిగి వచ్చిన భర్త మళ్లీ బయటకి ...ళ్తుంటే సుందరికి ఆశ్చర్యం వేసి ''ఎక్కడికి'' అని ...శ్నించింది. ఆమె మనసులో మాత్రం 'అతను ఆఫీ...సుకి మళ్లీ వెళ్లిపోవడం లేదు కదా!' అనుకుంది.

''డాక్టర్ దగ్గరికి వెళ్తున్నాను'' అంటూ గబగబా ...ధిలోకి వెళ్లిపోయాడు సుబ్బారావు.

టేబుల్ మీద వాలుతోన్న ఈగలనూ, తన చుట్టూ తిరుగుతోన్న దోమలను పట్టుకుంటోన్న డాక్టర్‌కి, సుబ్బారావుని చూసి బోల్డు సరదా వేసింది. వెంటనే ఎదురుగా వెళ్లి...

''ఏంటి? ప్రాబ్లెం?!'' సుబ్బారావు నాడి పట్టుకుంటూ అడిగాడు డాక్టర్.

సుబ్బారావు మౌనంగా నిలబడ్డాడు

''అరే..మీరలా మౌనంగా ఉంటే మీ జబ్బు సంగతి నాకెలా తెలుస్తుంది? కొంపదీసి మీకూగాని మతిమరుపా?'' నవ్వుతూ ప్రశ్నించాడు ఆ డాక్టర్.

అతని మాటలకి ఏదో గుర్తొచ్చిన వాడిలా..''ఆ..నాకు మతిమరుపే సార్..అది తగ్గాలంటే నేనేం చెయ్యాలి?'' అనడిగాడు సుబ్బారావు ఆదుర్దాగా.

డాక్టర్ ఏదో చెప్పబోయేంతలో, సుడిగాలిలా లోపలికొచ్చిన కాంపౌండర్ డాక్టర్‌తో 'ఫోన్' వచ్చిందని చెప్పాడు. సుబ్బారావుతో 'ఒన్ మినిట్'లో వస్తానని లోపలికి వెళ్లి ఫోన్లో మాట్లాడిన డాక్టర్ అరగంట తర్వాత వచ్చాడు. వచ్చీరాగానే.. అక్కడ కూర్చున్న సుబ్బారావుతో..

''ఓహ్..మీరిక్కడే ఉన్నారు కదూ! మర్చేపోయాను. అవునూ ఇంతకీ ప్రాబ్లెం ఏంటీ?'' అని ప్రశ్నించాడు డాక్టర్.

''ఓర్నాయనో..నాకంటే..మీకు మరీ మతిమరుపులా ఉందే..'' అంటూ మరి అక్కడ ఉండలేక ఇంటికొచ్చేసాడు సుబ్బారావు.

రెండోసారి ముందు జాగ్రత్త చర్యగా కొడుకు పదేళ్ల నానిగాడిని వెంట తీసుకుని మరో డాక్టర్ దగ్గరికి వెళ్లాడు. తనకున్న 'మతిమరుపు' విషయాన్ని సాధ్యమైనంతవరకూ మరిచిపోకుండా ఏకరువు పెట్టాడు. పక్కనే ఉన్న 'నాని' కూడా తనవంతు 'ప్రామ్‌టింగ్' అందించాడు.

'సిరంజి' కోసం అరగంట వెదికిన డాక్టర్, మందు కోసం రిఫరెన్స్ బుక్ పావుగంట తిరగేసి..సూదిని సిరంజికి తగిలించి, తను 'కష్టపడి' వెదికిన 'మందు' అందులోకి ఎక్కించాడు. తర్వాత సుబ్బారావు వైపు తిరిగాడు.

''ఆ..ఇప్పుడు చెప్పండి! మీకీ 'కడుపునొప్పి' ఎడమవైపు వస్తోందా?..కుడివైపు వస్తోందా?'' అని ప్రశ్నిస్తూ..దూదిని సుబ్బారావు భుజంకి రాస్తూ అడిగాడు.

అంతే!

ప్రెస్ చేసిన సిరంజి నుంచి వెలువడ్డ మందులా స్పీడుగా బైటికి పరిగెత్తాడు సుబ్బారావు.

★ ★ ★

అలాంటి సుబ్బారావు దగ్గరికి వచ్చాడు విశ్వనాథం. అతను సుబ్బారావుకి చిన్ననాటి స్నేహితుడు. కానీ సుబ్బారావు అతణ్ణి గుర్తుపట్టలేకపోయాడు. దాంతో విశ్వనాథం తెగ ఫీలయిపోయాడు. తనకి భోజనం పెట్టక్కర్లేకుండా, సుబ్బారావు ఎత్తులేస్తున్నాడేమో నని బాధపడ్డాడు. ఎన్నో కొండగుర్తులు..మరెన్నో బండగుర్తులు చెప్పిన తర్వాత విశ్వనాథాన్ని స్నేహి

టి.వి.ఎల్లెన్.మూర్తి

తుడిగా గుర్తించాడు సుబ్బారావు అందుకు ఎంతో సంతోషించింది సుందరి.

విశ్వనాథంతో ''అన్నయ్యగారూ! ఈ మతిమరుపు మనిషిని భరించడం నా వల్ల కావడం లేదు. మీరు కొంచెం ఓపిక తెచ్చుకుని మా ఆయన్ని ఏదైనా మంచి హాస్పిటల్‌కి తీసుకెళ్లి నయం చేయండి'' అంటూ దీనంగా ప్రార్థించింది.

ఆమెకి అభయమిచ్చి స్నేహితుణ్ణి ఓ ఆస్పత్రికి తీసుకెళ్లాడు విశ్వనాథం. సుబ్బారావు మతిమరుపు లక్షణాలన్నీ కూలంకషంగా పరిశీలించిన డ్వాక్టర్, కొన్ని మందులు రాసిచ్చాడు.

''ఒరే సుబ్బా! నాకర్జంటు పని ఉంది! మళ్లీ రాత్రి భోజనానికి మీ ఇంటికి వచ్చేస్తాను. నువ్వు ఇంటికి వెళ్లు!'' అని ఫ్రెండ్‌ని మెడికల్‌షాప్ దగ్గర వదిలేసాడు విశ్వనాథం. ఇంటిదగ్గర జాగ్రత్తగా దిగబెడతానని సుందరికి మాట ఇచ్చిన సంగతి మరిచిపోయాడు (సహవాస దోషం). దాంతో ఒంటరిగా గమ్యం తప్పి అటూ, ఇటూ తిరుగుతోన్న సుబ్బారావుని ఎవరో వ్యక్తి ఇంటిదగ్గర దిగబెట్టాడు.

ఆ రాత్రి టాబ్లెట్లు వేసుకోవాలని (గుర్తు చేస్తేనే..) ఇల్లంతా వెదికాడు సుబ్బారావు. అవి ఎక్కడా అతనికి దొరకలేదు.

''అసలు మందులు కొన్నారా? ఎక్కడ మరిచిపోయారో..మతిమరుపు మేళం.. అయినా విశ్వనాథమన్నయ్య ఏడీ?' ప్రశ్నలతో పాటు సుబ్బారావుని తిట్టసాగింది సుందరి. ఆమె చీవాట్లు వినలేక డాబా ఎక్కాడు సుబ్బారావు. మందులు 'ఎక్కడ పెట్టానా?' అని మనసులో అనుకుంటూ డాబాపైనే అటూ ఇటూ పచార్లు చేయసాగాడు.

చీకటి 'మరిచిపోకుండా' క్రమంగా పెరుగుతూ మరింత చిక్కబడసాగింది. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు మరిచిపోకుండా తన విధిని సక్రమంగా నిర్వర్తించే భాగంగా సిటీలో 'కరెంట్‌కోత' విధించింది. ఫలితంగా చీకటి..మరింత ఎక్కువైంది.

అయితే డాబాకి 'పిట్టగోడ' లేదన్న సంగతి మరిచిపోయిన సుబ్బారావు పచార్లు చేసుకుంటూ 'స్లాబ్' చివరికొచ్చి న్యూటన్‌కి భూమ్యాకర్షణ గురించి చాటి చెప్పిన ఏపిల్‌పండులా కిందకి పడ్డాడు. గాల్లో తేలుతూ భూమికి చేరుకుంటోన్న సుబ్బారావు తలకి ఇసుకగుట్ట ఆసరా ఇచ్చింది. ఆ దెబ్బకి, చీకటి కాటుక ముద్ద పెట్టుకుంటున్నట్లు నల్లగా కనిపించింది అతనికి. తర్వాత ఏమీ కనిపించలేదు. నెమ్మదిగా స్పృహ తప్పింది.

★ ★ ★

మూడ్రోజుల తర్వాత-మెల్లగా కళ్లు తెరిచిన సుబ్బారావుకి, తను ఆస్పత్రిలో ఉన్నట్లు గ్రహించాడు. తన నెత్తిమీద ఉన్న కట్టుని చేత్తో రాస్తోన్న సుందరిని చూశాడు. అంతేకాకుండా, తన మంచం చుట్టూ విశ్వనాథం, ఆఫీస్ స్టాఫ్ ఉండటాన్ని గమనించాడు.

''ఏవండీ లేచారా?'' ఆనందంగా అరిచింది సుందరి.

''ఒరే..సుబ్బా! ఆరోజు నిన్ను మెడికల్‌షాప్ దగ్గర వదిలేసి రావడం వల్లే ఇదంతా జరిగింది. నావల్లే నీకిలా అయింది'' పశ్చాత్తాపంగా అన్నాడు విశ్వనాథం.

''మీరేం చేస్తారు అన్నయ్యగారూ! ఖర్మ అంతే!'' భర్తకి తెలివి రావడంతో ఆమెకి చాలా ఆనందంగా ఉంది. అందుకనే విశ్వనాథం తప్పిదాన్ని క్షమించేసింది.

సుబ్బారావుతో-''అన్నట్లు ఆరోజు మీరు కొన్న మందులన్నీ ఆ మెడికల్ షాప్ కౌంటర్లోనే మరిచిపోయారట. మర్నాడు విస్సన్నయ్య తెచ్చారు'' చెప్పింది సుందరి.

''అవునే! శ్రీ వీరవెంకట సత్యసాయి మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్‌లోనే కదా నేను మెడిసిన్స్ కొన్నది! ఇప్పుడు గుర్తొచ్చింది. ఆ షాపేంటా'' తలని చేత్తో రాసుకుంటూ పీలగా చెప్పాడు సుబ్బారావు.

అంతే..అక్కడున్న ఆఫీస్ స్టాఫ్, విశ్వనాథం, సుందరి, నానిగాడు అంతా ఆశ్చర్యపోయారు-సుబ్బారావు జ్ఞాపకశక్తికి!

''అంత పెద్ద షాప్ పేరు గుర్తుందంటే..మనవాడికి మతిమరుపు పోయినట్లే'' ఆనందంతో విజిల్ వేస్తూ అరిచాడు విశ్వనాథం. ఆ మాటలకి ముందుకొచ్చాడు సుబ్బారావు ఆఫీస్ మేనేజర్-''ఇప్పుడో చిన్న టెస్ట్! నా పేరేంటో చెప్పమనండి చూద్దాం!'' అంటూ సుబ్బారావు వంక గంభీరంగా ఓ లుక్కిచ్చాడు.

''గండభేరుండం! కాదు. కాదు..సారీ గరుడాచలం!'' చిన్న గొంతుతో చెప్పాడు సుబ్బారావు.

''భలే..భలే! అచ్చం మనం తెలుగు సినిమాల్లోలాగే జరిగింది. మన సినిమాల్లోనూ అంతే! సినిమా ప్రారంభంలో హీరోకి దెబ్బ తగిలినప్పుడు మాట పోతుంది. క్లయిమాక్స్‌లో మళ్లీ విలన్‌ల వల్ల దెబ్బ తగిలి అతనికి మాట వస్తుంది. అలాగే ఇప్పుడు, ఇక్కడ జరిగింది'' చిన్న పిల్లాడిలా సంబరపడిపోయాడు గున్న ఏనుగులాంటి కొలీగ్ పురుషోత్తం-మనసులో మాత్రం సుబ్బారావుకి మతిమరుపు లేకపోతే ఆఫీసులో తనకేం పని ఉండదని బాధపడుతూ!

''ఏ సినిమాలో బాబూ ఇలాగయింది?'' నానిగాడిని అడిగాడు ఫ్యాన్ రంగయ్య.

''ఆ సినిమా పేరు...ఆ సినిమా పేరు..'' అని నానిగాడు ఆలోచిస్తుంటే..సుందరి ఆ కుర్రాడి నెత్తిన ఒక్కటి మొట్టింది.

''ఆ..గుర్తొచ్చింది. ఆ సినిమా పేరు ఆరాధన!'' ఆనందంతో అరిచి చెప్పాడు నానిగాడు.

''బాగుంది. తండ్రి మతిమరుపు కొడుక్కి అంటువ్యాధిలా సోకితే..తల్లి మంచి మందే వేసింది!'' అంటూ అటక మీద నుంచి దొర్లిపడ్డ ఖాళీ సిల్వర్ డబ్బాలా నవ్వాడు మేనేజర్ గరుడాచలం!

అతని మాటలకి నవ్వకపోతే..తమ ఇంక్రిమెంట్లకి నూకలు చెల్లిపోతాయని చెవులు చిల్లులు పడేలా నవ్వసాగారు స్టాఫంతా!

ఆ నవ్వులన్నీ తన హోదాని బట్టేననీ గ్రహించేసిన గరుడాచలం తన మాటల్లో హాస్యం ఎక్కడుందో తెలియక గుర్రుమంటూ-

''అంతొద్దు!'' అని అరిచాడు.

''హమ్మయ్య!'' అని ఊపిరి పీల్చుకున్న స్టాఫంతా మామూలు ముఖాలతో..సుబ్బారావు వైపు చూసి, పలకరింపుగా ముసిముసి నవ్వులు రువ్వారు. అయినా భయం భయంగా గరుడాచలం వైపు చూశారు.

''ఇదిచాలు!'' అంటూ మేనేజర్ గరుడాచలం వెనుక నుంచి అరిచాడు నానిగాడు.

☆

## కిమ్ శర్మ తీరు

**బాలీవుడ్‌లో ఇంకా ఎలాంటి క్రేజూ రాకపోయినా కిమ్ శర్మ మాటల్లో మాత్రం మహా గడసరిదే అంటున్నారు సినీజనాలు. ఈమధ్య ఒకటి రెండు సినిమాల్లో ఆమె వేరే హీరోయిన్‌లని రిప్లేస్ చేయడంపై ఓ ఆసామీ కామెంట్ చేస్తే- 'అవును. ఆ హీరోయిన్ వేషాన్ని నేను ఇప్పుడు ఒప్పుకున్నాను. తప్పేంటి? నా దగ్గరికొచ్చిన చాన్స్‌ని నేను ఉపయోగించుకుంటున్నాను. అలాగే నేను ఏదన్నా వేషాన్ని కాదంటే మరో హీరోయిన్ ఒప్పుకుందనుకోండి, అందులో కూడా తప్పేం వుంది?' అని ఎదురు ప్రశ్నించిందిట.**

